# le: CAG Report

# 'Finances not so rosy, borrowings add to pressure'

Sribala.Vadlapatla
@timesgroup.com

**Hyderabad:** The CAG report on state finances for the year ending 2022 made serious observations and recommended that the state govt fully disclose its off-budget borrowings taken through special purpose vehicles/public sector undertakings/autonomous bodies for implementation of schemes/programmes/works and maintain transparency.

### ₹1.4L crore debt servicing

Expressing concern over the financial condition of the state, the report said off-budget borrowings taken to the tune of ₹66,854 crore for execution of Kaleshwaram project will lead to debt servicing of ₹1.41 lakh crore for the next 14 years. "As the state govt did not envisage any revenue stream from the project, it will be a burden on state finances," the report mentioned.

CAG said the govt will have to repay ₹2,52,048 crore as principal and interest on the market borrowings by 2032-33 and this would put significant pressure on the govt's finances. Another strong recommendation by CAG was that govt needs to see that the gap between original and revised estimates of a budget is less and that the budget be presented on a realistic and reliable basis.

### Ensure fiscal discipline

"Particularly, the govt may ensure the estimation of non-tax revenue and grants-in-aid practically. Stringent logical controls may be put in place to avoid expenditure without budget provisions/excess expenditure over and above authorisation. Departments may be advised to seek supplementary provisions only in respect of the items which could be utilised within the timeframe," the report said.

According to the report, excess disbursement of ₹2,14,062 crore for the years 2014-15 to 2020-21 is yet to be regularised by the state legislature. "This violates Articles 204 and 205 of the Constitution, which provides that no money shall be withdrawn from the consolidated fund except under appropriation made by law by the state legislature," it said.

There was an excess disbursement of ₹75,053 crore (including ₹67,174 crore on account of repayment of ways and means advances from the Reserve Bank of India) over the authorisation made by the state legislature under 10 grants and two state finances audit reports for the year ending March 2022, CAG added.

### DEVIATION IN THE SYSTEM



- Excess expenditure on service pension allocable to successor state: **₹5,046 crore**
- Construction of two-bedroom houses for the rural poor: **₹4,270 crore**
- Construction of two-bedroom houses for the urban poor: **₹4,035 crore**
- Special development fund for welfare: **₹3,898 crore**

### T trailing in health & edu expenditure

**Hyderabad:** The state has been persistently trailing in respect of expenditure on education and health sectors. As a percentage of total expenditure, expenditure on education and health sectors was 8 per cent and 4 per cent respectively, CAG said. TNN

## Final cost of KLIS will likely touch ₹1,47,427.41 crore: CAG

# CAG: BRS broke rules for KLIS

BALU PULIPAKA I DC
HYDERABAD, FEB. 15

The Kaleshwaram Lift Irrigation Scheme (KLIS) of the BRS government was a rushed affair, with the then government and its irrigation department cutting corners, inflating costs, skipping comprehensive plans for sourcing funds, and flouting other norms, the Comptroller and Auditor General of India (CAG) said.

Several components of the project were approved and handed to contractors even before detailed project reports were finalised, CAG audit found, as tabled by Congress government on Thursday in the state Legislative Assembly.

The findings on various aspects of Kaleshwaram project are expected to further fuel charges that the then BRS government either neglected or chose to ignore many deficiencies in the project design and its execution. Nearly each of 218 pages of report an indictment of BRS government.

The CAG report, which took into consideration the project execution till 2022, said final cost of of the entire Kaleshwaram project will likely touch ₹1,47,427.41 crore, against the original cost of ₹81,911.01 crore

■ Page 2: CAG audit reports KLIS financial disaster

### WHAT CAG SAYS

**AS PER 2022 DATA,** said cost of KLIS will touch ₹1,47,427.41 cr, against ₹81,911.01 cr projected to the Central Water Commission.

- **THE PROJECT** will return 52 paise for every rupee spent on it.
- **SEVERAL COMPONENTS** of the project were approved and handed to contractors even before detailed project reports were finalised.
- **NO PLAN** for sourcing of funds for a project of this scale.

**THIS IS** an indication of improper planning and ad-hocism.

**— CAG**



## CAG: TS LAGGING IN EDU., HEALTH EXPENDITURES

DC CORRESPONDENT
HYDERABAD, FEB. 15

The Comptroller and Auditor General of India (CAG) found Telangana to be persistently lagging in expenditures on education and healthcare sectors, with 8% and 4% allocations made respectively in the Budgets during the BRS regime.

In 2021-22, despite increased revenue receipts (at 26 per cent), TS failed to register a revenue surplus for a third consecutive year while BRS government continued to present "revenue surplus budgets" every year, report stated.

■ Full report on Page 5

PG 5: CAG REPORT FINDS SEVERAL IRREGULARITIES IN BRS GOVT'S DIRECT BENEFIT TRANSFER SCHEMES

# TS trailing in edu., health expenditure

DC CORRESPONDENT
HYDERABAD, FEB. 15

The CAG found Telangana state to be persistently lagging in expenditures on education and healthcare sectors, with eight per cent and four per cent allocations made respectively in the Budgets during the BRS regime. In 2021-22, despite increased revenue receipts (at 26 per cent), the state failed to register a revenue surplus for a third consecutive year while the BRS government continued to present "revenue surplus budgets" every year, the report stated.

As the state registered a revenue deficit, it had to borrow from the market. The state government will have to repay ₹2,52,048 crore in principal and interest on market borrowings by 2032-33, which would put significant pressure on government finances.

The other two fiscal targets, namely ratios of fiscal deficit to GSDP and total outstanding liabilities to GSDP, were also not achieved by the state in 2021-22. The revenue deficit of ₹9,335 crore was understated by ₹1,157 crore due to non-discharge of interest liabilities on account of certain misclassifications between revenue and capital expenditure, it stated.

Apart from its total liabilities of ₹3,14,663 crore, the state is also liable to pay principal and interest on account of its off-budget borrowings (OBB) to an extent of ₹1,18,955 crore.

Taking into consideration the OBB and other liabilities serviced from the state Budget, the ratio of debt to GSDP would be 37.77 per cent, which is 12.77 per cent higher than the set target of 25 per cent, as per FRBM Act. This is also 8.47 per cent above the norms of 29.30 per cent, as prescribed by the XV Finance Commission.

They noted that there was no progress in the apportionment of assets and liabilities between Andhra Pradesh and Telangana after 2018-19, indicating a lack of emphasis on apportionment.

# 2032-33 నాటికి కట్టాల్సింది.. రూ.2.5 లక్షల కోట్లు

## రుణాల అసలు, వడ్డీల చెల్లింపులతో ఖజానాపై తీవ్ర ఆర్థిక భారం

## 2022 మార్చి 31 నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలో వెల్లడి

- ఎఫ్ఆర్‌బీఎం మాత్రమే కాదు.. ఆర్థిక సంఘం నిబంధనలూ ఉల్లంఘించారు
- జీఎస్‌డీపీతో పోలిస్తే అప్పుల నిష్పత్తి 37.77 శాతానికి పెరిగింది
- రెవెన్యూ రాబడి పెరిగినా మిగులు సాధించలేకపోయారన్న కాగ్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంపై అప్పుల భారం తీవ్రంగా ఉందని, రానున్న పదేళ్లలో రుణాల తిరిగి చెల్లింపు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)' నివేదికలో పేర్కొంది. మార్కెట్ రుణాల మీద వడ్డీ, అసలు కలిపి.. 2032-33 నాటికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2,52,048 కోట్లను చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. 2022 మార్చి 31తో ముగిసిన (2021-22) ఆర్థిక సంవత్సరం నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిర్వహణ తీరుపై కాగ్ రూపొందించిన ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం గురువారం అసెంబ్లీ ముందుపెట్టింది. బడ్జెట్‌లో పేర్కొనకుండా తీసుకున్న రుణాల్లో (ఆఫ్ బడ్జెట్) కాళేశ్వరానికే ఎక్కువగా ఉన్నాయని కాగ్ పేర్కొంది. 'కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)' కింద రూ.66,854 కోట్లు తీసుకున్నారని.. ఈ రుణాల అసలు, వడ్డీ కలిపి 14 ఏళ్లలో రూ.1,45,545 కోట్లు చెల్లించాలని పేర్కొంది. దీనితో సమీప భవిష్యత్తులో అభివృద్ధి ప్రణాళికల విషయంలో రాష్ట్ర సామర్థ్యం పరిమితం అవుతుందని వ్యాఖ్యానించింది.

కాగ్ నివేదికలోని అంశాలివీ..

- రెవెన్యూ రాబడులు 26 శాతం పెరిగినా మిగులును సాధించడంలో రాష్ట్రం వరుసగా మూడో ఏడాది కూడా విఫలమైంది. బడ్జెట్ నుంచి చెల్లిస్తున్న ఆఫ్ బడ్జెట్ రుణాలు, ఇతర చెల్లింపులను కలిపితే.. జీఎస్‌డీపీలో అప్పుల నిష్పత్తి 37.77 శాతంగా ఉంది. ఇది ఎఫ్ఆర్‌బీఎం చట్టం నిర్దేశించిన దానికంటే 12.77 శాతం, 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన దానికంటే 8.47 శాతం ఎక్కువ.
- 2021-22లో రెవెన్యూ వ్యయం 11 శాతం పెరిగింది. ఇందులో జీతాలు, వడ్డీ చెల్లింపులే ఎక్కువ భాగం ఉన్నాయి. విద్య, ఆరోగ్యం మీద ఖర్చు విషయంలో రాష్ట్రం వెనుకంజలో ఉంది. మొత్తం వ్యయంలో 8శాతం విద్య, 4శాతం ఆరోగ్యంపై ఖర్చు చేశారు.
- అంతకుముందు ఏడాదితో పోలిస్తే మూలధన వ్యయం 81శాతం పెరిగింది. 2021-22లో రూ.28,874 కోట్లు మూలధన వ్యయం కింద ఖర్చుపెట్టారు. అయితే 2022 నాటికి పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల మీద రూ.1,09,612 కోట్లు మూలధనం ఖర్చయింది.
- బడ్జెట్ వ్యయం కింద రూ.2,30,872 కోట్లకు ప్రభుత్వం అసెంబ్లీ అనుమతి తీసుకుంది. తర్వాత అనుబంధంగా రూ.24,144 కోట్ల మేర అంచనాలకు ఆమోదం తెలిపింది. అయితే రెవెన్యూ ఖర్చు రూ.2,63,092 కోట్లుకాగా.. నికర అధిక వ్యయం రూ.8,076 కోట్లు. వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులను పరిగణనలోకి తీసుకోకపోతే అయిన ఖర్చు రూ.1,95,818 కోట్లే. అంటే బడ్జెట్ అంచనాల్లో వాస్తవఖర్చు 77శాతమే.
- 2014-15 నుంచి 2020-21 వరకు కలిపి బడ్జెట్లకు అదనంగా చేసిన రూ.2,14,062 కోట్ల ఖర్చుకు అసెంబ్లీ ఆమోదం పొందాల్సి ఉంది. ఇది ప్రజావనరుల నిర్వహణలో క్రమశిక్షణ రాహిత్యమే.
- దళితబంధు కోసం రూ.1,000 కోట్లు కేటాయించారు. కానీ వినియోగ పద్దులో రూ.4,442 కోట్లు ఖర్చు చూపెట్టారు. వాస్తవంగా ఖర్చయినది రూ.2,101 కోట్లు మాత్రమే.

# అమ్మో.. అప్పు



- జీఎస్‌డీపీలో రుణాలు 29.3 శాతానికి మించరాదన్న ఆర్థికసంఘం
- రాష్ట్రంలో 2022 మార్చి నాటికే 37.77 శాతానికి చేరిక
- రూ.4.34 లక్షల కోట్ల రుణాలతో చెల్లింపుల భారం
- రాబోయే పదేళ్లలో రూ.2.52 లక్షల కోట్లు తిరిగి చెల్లించాలి
- కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలో వెల్లడి



ఈనాడు - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశిత పరిమితికి మించి రుణాలు తీసుకుందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా తీసుకునే రుణాలతోపాటు.. బడ్జెట్ వెలుపల ప్రభుత్వ పూచీకత్తుతో తీసుకునే రుణాలు కూడా అధికంగా ఉన్నాయని తెలిపింది. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) విలువలో 29.3 శాతానికి మించి అప్పులు తీసుకోరాదని అన్ని రాష్ట్రాలకు 15వ ఆర్థిక సంఘం షరతు పెట్టింది. కానీ 2022 మార్చి చివరి నాటికి తెలంగాణ జీఎస్‌డీపీ విలువ రూ.11.48 లక్షల కోట్లుంటే రుణాలు రూ.4,34,685 కోట్లకు చేరాయి. ఇవి జీఎస్‌డీపీ విలువలో 37.77 శాతం అని కాగ్ తెలిపింది.

రాష్ట్ర ఆర్థికరంగం, బడ్జెట్ల తయారీ, అప్పులు, ప్రభుత్వ రంగ సంస్థల, స్థానిక సంస్థల పనితీరు, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయంపై 2021-22 సంవత్సరానికి సంబంధించిన కాగ్ నివేదికలను ప్రభుత్వం గురువారం శాసనసభలో ప్రవేశపెట్టింది.

## నేరుగా తీసుకున్నవి రూ.3.14 లక్షల కోట్లు

రూ.4.34 లక్షల కోట్లలో ప్రభుత్వం నేరుగా తీసుకున్న రుణాలు రూ.3,14,663 కోట్లు ఉంటే, మిగిలినది బడ్జెట్‌కు వెలుపల ప్రభుత్వం ఇచ్చిన పూచీకత్తుతో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు తీసుకున్న రుణ మొత్తం. ప్రభుత్వం ఎంత అప్పు తీసుకుంది, భవిష్యత్తులో పడే భారం ఎంత అనేది లోతుగా పరిశీలిస్తే.. చెల్లింపుల బాధ్యత ఏమిటనేది స్పష్టంగా అర్థమవుతుందని కాగ్ వివరించింది. ప్రభుత్వం నేరుగా తీసుకున్న రూ.3.14 లక్షల కోట్ల బాకీలకు వాయిదాల కింద రూ.2,52,048 కోట్లు.. రాబోయే పదేళ్లలో అంటే 2032-33 లోపే తిరిగి చెల్లించాల్సి ఉంటుందని రుణ ఒప్పందాల ద్వారా తెలుస్తోంది. ఇలా చెల్లించే రూ.2.52 లక్షల కోట్ల కిస్తీల సొమ్ములో.. వడ్డీల కింద రూ.1.36 లక్షల కోట్లు పోగా మిగతాది అసలు కింద జమవుతుంది.

## ఎందుకీ ప్రభుత్వ సంస్థల అప్పులు?

ప్రభుత్వ పూచీకత్తుతో ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకునే అప్పులపై వడ్డీ అధికంగా పడుతోందని కాగ్ ఉదాహరణలతో వివరించింది. పోలీసుశాఖలో వాహనాల కొనుగోలుకు రాష్ట్ర పోలీసు గృహనిర్మాణ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రూ.500 కోట్ల రుణం తీసుకోవడానికి 2018-19లో రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తు ఇచ్చింది. ఈ సొమ్మును 26 త్రైమాసిక వాయిదాల్లో ఈ సంస్థ తిరిగి చెల్లిస్తుందని ఒప్పందం చేసుకున్నారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల నుంచి చెల్లించకూడదని కాగ్ స్పష్టం చేసినా.. 2022 నాటికి ఈ సంస్థ చెల్లించిన రూ.328 కోట్లను బడ్జెట్ నుంచే విడుదల చేశారు. దీన్నిబట్టి ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకున్న రుణాల భారం కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుందని అర్థమవుతున్నట్లు కాగ్ తెలిపింది. పైగా ఈ రూ.500 కోట్లకు 9 శాతం వడ్డీ చెల్లిస్తామని రుణ ఒప్పందంపై రాష్ట్ర డీజీపీ సంతకం చేశారు. కానీ అదే ఏడాది ప్రభుత్వం నేరుగా తీసుకున్న రుణాలకు చెల్లించే వడ్డీ 8.17 శాతమే. పోలీసు గృహ నిర్మాణ సంస్థ తీసుకున్న రుణానికి 2022 మార్చి నాటికే రూ.13 కోట్లు వడ్డీగా అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడింది. ఇదే రూ.500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా తీసుకున్న రుణాల నుంచి గృహనిర్మాణ సంస్థకు ఇచ్చి ఉంటే అదనపు వడ్డీ భారం తప్పేదని కాగ్ పేర్కొంది.

> రాష్ట్ర బడ్జెట్‌కు వెలుపల ప్రభుత్వ పూచీకత్తుతో ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకునే భారీ రుణాల చెల్లింపుల బాధ్యత తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుంది. దీన్ని పరిగణనలోకి తీసుకుంటే మార్కెట్ల నుంచి నేరుగా ప్రభుత్వం తీసుకునే రుణాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఆర్థికవ్యవస్థను ఇది గణనీయమైన ఒత్తిడికి గురిచేయడమే కాకుండా అప్పులను భరించే విషయంలో ప్రభుత్వ సామర్థ్యాన్ని అవాంఛనీయ స్థాయికి నెడుతుంది.
>
> \- రాష్ట్ర ప్రభుత్వ అప్పులపై నివేదికలో కాగ్ వ్యాఖ్య

2032-33 నాటికి కట్టాల్సింది..

# రూ.2.5 లక్షల కోట్లు

## రుణాల అసలు, వడ్డీల చెల్లింపులతో ఖజానాపై తీవ్ర ఆర్థిక భారం

## 2022 మార్చి 31 నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలో వెల్లడి

- ఎఫ్ఆర్‌బీఎం మాత్రమే కాదు.. ఆర్థిక సంఘం నిబంధనలూ ఉల్లంఘించారు
- జీఎస్‌డీపీతో పోలిస్తే అప్పుల నిష్పత్తి 37.77 శాతానికి పెరిగింది
- రెవెన్యూ రాబడి పెరిగినా మిగులు సాధించలేకపోయారన్న కాగ్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంపై అప్పుల భారం తీవ్రంగా ఉందని, రానున్న పదేళ్లలో రుణాల తిరిగి చెల్లింపు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)' నివేదికలో పేర్కొంది. మార్కెట్ రుణాల మీద వడ్డీ, అసలు కలిపి.. 2032-33 నాటికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2,52,048 కోట్లను చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. 2022 మార్చి 31తో ముగిసిన (2021-22) ఆర్థిక సంవత్సరం నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిర్వహణ తీరుపై కాగ్ రూపొందించిన ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం గురువారం అసెంబ్లీ ముందుపెట్టింది. బడ్జెట్‌లో పేర్కొనకుండా తీసుకున్న రుణాల్లో (ఆఫ్ బడ్జెట్) కాళేశ్వరానికే ఎక్కువగా ఉన్నాయని కాగ్ పేర్కొంది. 'కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)' కింద రూ.66,854 కోట్లు తీసుకున్నారని.. ఈ రుణాల అసలు, వడ్డీ కలిపి 14 ఏళ్లలో రూ.1,45,545 కోట్లు చెల్లించాలని పేర్కొంది. దీనితో సమీప భవిష్యత్తులో అభివృద్ధి ప్రణాళికల విషయంలో రాష్ట్ర సామర్థ్యం పరిమితం అవుతుందని వ్యాఖ్యానించింది.


కాగ్ నివేదికలోని అంశాలివీ..

- రెవెన్యూ రాబడులు 26 శాతం పెరిగినా మిగులును సాధించడంలో రాష్ట్రం వరుసగా మూడో ఏడాది కూడా విఫలమైంది. బడ్జెట్ నుంచి చెల్లిస్తున్న ఆఫ్ బడ్జెట్ రుణాలు, ఇతర చెల్లింపులను కలిపితే.. జీఎస్‌డీపీలో అప్పుల నిష్పత్తి 37.77 శాతంగా ఉంది. ఇది ఎఫ్ఆర్‌బీఎం చట్టం నిర్దేశించిన దానికంటే 12.77 శాతం, 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన దానికంటే 8.47 శాతం ఎక్కువ.
- 2021-22లో రెవెన్యూ వ్యయం 11 శాతం పెరిగింది. ఇందులో జీతాలు, వడ్డీ చెల్లింపులే ఎక్కువ భాగం ఉన్నాయి. విద్య, ఆరోగ్యం మీద ఖర్చు విషయంలో రాష్ట్రం వెనుకంజలో ఉంది. మొత్తం వ్యయంలో 8శాతం విద్య, 4శాతం ఆరోగ్యంపై ఖర్చు చేశారు.
- అంతకుముందు ఏడాదితో పోలిస్తే మూలధన వ్యయం 81శాతం పెరిగింది. 2021-22లో రూ.28,874 కోట్లు మూలధన వ్యయం కింద ఖర్చుపెట్టారు. అయితే 2022 నాటికి పెండింగ్‌లో ఉన్న 'సాగునీటి ప్రాజెక్టుల మీద రూ.1,09,612 కోట్లు మూలధనం ఖర్చయింది.
- బడ్జెట్ వ్యయం కింద రూ.2,30,872 కోట్లకు ప్రభుత్వం అసెంబ్లీ అనుమతి తీసుకుంది. తర్వాత అనుబంధంగా రూ.24,144 కోట్ల మేర అంచనాలకు ఆమోదం తెలిపింది. అయితే రెవెన్యూ ఖర్చు రూ.2,63,092 కోట్లుకాగా.. నికర అధిక వ్యయం రూ.8,076 కోట్లు. వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులను పరిగణనలోకి తీసుకోకపోతే అయిన ఖర్చు రూ.1,95,818 కోట్లే. అంటే బడ్జెట్ అంచనాల్లో వాస్తవఖర్చు 77శాతమే.
- 2014-15 నుంచి 2020-21 వరకు కలిపి బడ్జెట్లకు అదనంగా చేసిన రూ.2,14,062 కోట్ల ఖర్చుకు అసెంబ్లీ ఆమోదం పొందాల్సి ఉంది. ఇది ప్రజావనరుల నిర్వహణలో క్రమశిక్షణ రాహిత్యమే.
- దళితబంధు కోసం రూ.1,000 కోట్లు కేటాయించారు. కానీ వినియోగ పద్దులో రూ.4,442 కోట్లు ఖర్చు చూపెట్టారు. వాస్తవంగా ఖర్చయినది రూ.2,101 కోట్లు మాత్రమే.

# రాష్ట్రం అప్పుల కుప్ప

## ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి రుణాలు.. 2022 మార్చి నాటికే రూ.4.33 లక్షల కోట్ల అప్పు

- జీఎస్‌డీపీలో ఈ అప్పు వాటా 38 శాతం
- దళిత బంధుకు రూ.3,442 కోట్ల అధిక వ్యయం
- రుణ మాఫీ, డబుల్ ఇళ్లకు కేటాయించినా డబ్బుల్లేవు
- ఎంబీసీ కార్పొరేషన్ 500 కోట్లలో పైసా ఖర్చు కాలేదు
- గత ప్రభుత్వ పనితీరును ఎండగట్టిన కాగ్
- అసెంబ్లీలో 2021-22 సంవత్సరపు నివేదిక సమర్పణ



పదేళ్లలో
2,52,048
కోట్లు చెల్లించాలి

**2023-24** సంవత్సరం నుంచి 2032-33 నాటికి పదేళ్లలో కాళేశ్వరం అప్పులు రూ.2,31,782 కోట్లను చెల్లించాలని కాగ్ చెప్పింది. ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలకు మరో రూ.20,266 కోట్లను చెల్లించాలని తెలిపింది. 2017-18లో రూ.10,836 కోట్లుగా ఉన్న వడ్డీ భారం 2021-22 నాటికి రెట్టింపు అయ్యిందని వెల్లడించింది.

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని 'కాగ్' ఆక్షేపించింది. బడ్జెట్ అప్పులు, బడ్జెట్ వెలుపల కార్పొరేషన్లకు గ్యారెంటీ ఇచ్చిన అప్పులు కలిపి ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని మించిపోయాయని వెల్లడించింది. గ్యారెంటీ అప్పుల విషయంలో పారదర్శకత లోపించిందని, చివరికి వీటిని ప్రభుత్వమే చెల్లించాల్సి వస్తుందని స్పష్టం చేసింది. కార్పొరేషన్లకు ఎలాంటి ఆదాయం లేకపోయినా వాటి ద్వారా అప్పులు తీసుకుని, రాష్ట్ర ప్రభుత్వమే వాయిదాలు చెల్లించాల్సిన పరిస్థితిని తప్పుబట్టింది. 2019 నవంబరు లోపు ఇలాంటి అప్పుల నుంచి బయటపడాలని 15వ ఆర్థిక సంఘం చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేసింది. రెవెన్యూ లోటు పెరిగిపోయిందని, కొన్ని ప్రభుత్వ పథకాలకు కేటాయించిన మేర నిధులను ఖర్చు పెట్టలేదని కాగ్ చెప్పింది. వడ్డీల భారం పెరిగిపోయిందని, బడ్జెట్ అంచనాలు, వాస్తవ వ్యయాల మధ్య అంతరం భారీగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేసింది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) రూపొందించిన నివేదికలను గురువారం రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టింది.

### ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని దాటిన అప్పు

రాష్ట్ర ప్రభుత్వ అప్పులు 'ద్రవ్య బాధ్యత, బడ్జెట్ నిర్వహణ(ఎఫ్ఆర్‌బీఎం)' చట్టం పరిమితిని దాటిపోయాయని 'కాగ్' వెల్లడించింది. రాష్ట్ర సొంత రుణాలు రూ.3,14,663 కోట్లు ఉంటే, కార్పొరేషన్లకు హామీ ఇచ్చిన రుణాలు రూ.1,18,955 కోట్లు కలిపి మొత్తం రాష్ట్ర ప్రభుత్వ అప్పులు రూ.4,33,618 కోట్లకు చేరుకున్నాయని చెప్పింది. స్థూల రాష్ట్ర ఉత్పత్తి రూ.11,48,115 కోట్లలో అప్పులవాటా 37.77 శాతమని ప్రస్తావించింది. ఇది ఎఫ్ఆర్‌బీఎం విధించిన 25 శాతం పరిమితిని అతిక్రమించడమేనని స్పష్టం చేసింది. 15వ ఆర్థిక సంఘం ఇచ్చిన 28.30 శాతం వెసులుబాటు కన్నా కూడా ఇది చాలా ఎక్కువని చెప్పింది. బడ్జెటేతర రుణాల వల్లే పరిస్థితి ఇలా అదుపు తప్పిందని వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ నుంచి సేకరించిన రుణాల్లో 74 శాతాన్ని మాత్రమే మూలధన వ్యయం కింద ఖర్చు పెట్టిందని వెల్లడించింది. 2018-19 నుంచి మూడేళ్లుగా మూలధన వ్యయం కన్నా మార్కెట్ రుణాలే ఎక్కువగా ఉన్నాయని కాగ్ గుర్తించింది. ద్రవ్య లోటులో మార్కెట్ నుంచి తీసుకున్న రుణాల ద్వారానే 79 శాతం వరకు భర్తీ అయిందని గుర్తించింది.

### గ్రాంట్లలో విపరీత అంచనాలు

పన్నేతర రాబడులు, సహాయక గ్రాంట్లను అధికంగా అంచనా వేశారని అవేవీ ఖర్చు కాలేదని కాగ్ గుర్తించింది. బడ్జెట్ అంచనాలకు మించి రూ.2,63,092 కోట్లు ఖర్చయినట్లు చెబుతున్నా చేబదుళ్లను పక్కనపెడితే వాస్తవంగా అయిన ఖర్చు రూ.1,95,818 కోట్లేనని తెలిపింది. ఇది బడ్జెట్ అంచనాల్లో 77 శాతమేనని వెల్లడించింది.

### ఇవి అధిక వ్యయాలు

సేవా పింఛన్ల కింద రూ.5046 కోట్లు, దళిత బంధు కింద రూ.3,442 కోట్లు, కుటుంబ పింఛన్ల కింద రూ.1,928 కోట్లు, రాష్ట్ర అభివృద్ధి రుణాల వడ్డీ కింద రూ.1,785 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం చేసిన అధిక వ్యయాలుగా కాగ్ తప్పు పట్టింది.

### కేటాయింపుల కంటే తక్కువ ఖర్చు

కొన్ని పథకాలకు నిధులు లేని కారణంగా బడ్జెట్ కేటాయింపుల కంటే తక్కువ వ్యయం చేసినట్లు కాగ్ గుర్తించింది. రైతు రుణ మాఫీ(రూ.4,462 కోట్లు), గ్రామీణ పేదలకు రెండు గదుల ఇళ్ల నిర్మాణం(రూ.4,270 కోట్లు), పట్టణ పేదలకు రెండు గదుల ఇళ్ల నిర్మాణం(రూ.4,035 కోట్లు), సంక్షేమ అభివృద్ధి కార్యకలాపాల ప్రత్యేక అభివృద్ధి నిధి(రూ.3,898 కోట్లు) చొప్పున నిధులు తగ్గడంతో ఖర్చు పెట్టలేక పోయినట్లు తెలిపింది. ఎంబీసీ సంస్థకు కేటాయించిన రూ.500 కోట్లలో పైసా ఖర్చు కాలేదని గుర్తించింది.

### విద్యా వైద్యం ఖర్చు తగ్గింది

ఉద్యోగుల పదవీ విరమణ వయసును పెంచడంతో జీతాల భారం పెరిగిందని కాగ్ వెల్లడించింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వ వ్యయం గత కొన్నేళ్లుగా తక్కువగా ఉంటోందని గుర్తించింది. విపత్తు నివారణ నిధికి ప్రభుత్వం నిధులను జమ చేయడం లేదని ఆక్షేపించింది.

### కాళేశ్వరం కార్పొరేషన్ అప్పు రూ.72,067 కోట్లు

2022 మార్చి నాటికి కాళేశ్వరం ప్రాజెక్టు మీద రూ.86,788 కోట్లను వ్యయం చేయగా_ అందులో కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణం సంబంధిత నిధులే రూ.55,808 కోట్లు అని వివరించింది. 2021-22లో కార్పొరేషన్‌కు అసలు, వడ్డీ చెల్లింపుల కోసం ప్రభుత్వం రూ.1,422 కోట్లను రుణ రూపంలో, పెట్టుబడుల రూపంలో మరో రూ.3,072 కోట్లను అందజేసిందని తెలిపింది. దీనిని బట్టి కార్పొరేషన్ రుణాలను చెల్లించే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనన్న విషయం రూఢీ అవుతుందని పేర్కొంది. 14 ఏళ్లలో కాళేశ్వరం కార్పొరేషన్ పేరుతో ప్రభుత్వమే రూ.1,41,544 కోట్లను చెల్లించాల్సి ఉంటుందని చెప్పింది. ఇవి కాక నీళ్లు పోయడానికి విద్యుత్తు చార్జీల కింద ఏడాదికి రూ.10,375 కోట్ల చొప్పున 12 ఏళ్లలో రూ.1,24,495 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసింది.